క్లుప్తంగా

శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు


స్వామివారి చిత్రపటం అందజేస్తున్నఅర్చకులు

ఇల్లందకుంట: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి ఆదివారం మండల కేంద్రంలోని అపరభద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో జెడ్పీచైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎంపీపీ సరిగొమ్ములపావనివెంకటేష్‌తో కలిసిపూజలు చేశారు. దేవాలయసిబ్బంది స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించి స్వామివారి చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పొనగంటి మల్లయ్య, లింగారావు, ఓల్లాల శ్రీనివాస్,దిలీప్‌రెడ్డి, కొంరెల్లి లు పాల్గొన్నారు.

సన్మానం


సన్మానిస్తున్న యువకులు

గంగాధర: మండలంలోని మధురానగర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ బక్కశెట్టి సంజీవ్‌ను ఆదివారం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వీరితో పాటు కరీంనగర్ బార్ అసోషియేషన్ మాజీ అధ్యక్షుడు ఎర్రం రాజిరెడ్డి, న్యాయవాది కోల లింగారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు వేముల భాస్కర్, మిట్ట నర్సయ్య, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం


నగదు, బియ్యం అందిస్తున్న సభ్యులు

చిగురుమామిడి: మండలంలోని రేకొండ గ్రామంలో మిలీనియం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సంగెం బాలు కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి రూ.10 వేలు, 25 కిలోల బియ్యం అందించారు. బాలుకు భార్య, ఇద్దరు కూతుర్లు, కుటుంబ స్థితిని తెలుసుకున్న సభ్యులు ఆర్థిక సాయం అందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్, ప్రధాన కార్యదర్శి చిప్ప తిరుపతి, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి సునీల్, సంయుక్త కార్యదర్శి బండారి రవికుమార్, కోశాధికారి లంకసిరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అప్పాల రమేశ్, పరుపాటి మహిపాల్‌రెడ్డి, గందె చిరంజీవి, దుడ్డేల శ్రీనివాస్, బాషబత్తిని శ్రీనివాస్, పరకాల రమేశ్ పలువురు ఉన్నారు.

15న ఆత్మీయ సమ్మేళనం


సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

తిమ్మాపూర్: మండలంలోని అలుగునూర్ మున్నూరుకాపు సంఘ భవనంలో మండల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు మెంగని రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కన్వీనర్ గంప వెంకన్న, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు సల్ల మహేందర్, పర్లపల్లి మాజీ ఎంపీటీసీ చంద్రమౌళి హాజరయ్యారు. 15న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. మల్లేశం, సంపత్, నారాయణ, రాములు,రాజయ్య, శ్రీధర్, శ్రీనివాస్, మల్లయ్య, వెంకన్న, కిష్టయ్య,అనోహర్, రాజు, జితేందర్, కనకయ్య, రాజయ్య, మల్లేశం, మహేష్, వెంకటేష్, సంపత్, చంద్రయ్య, పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

హుజూరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా 3న నిర్వహించే బ్లాక్ డేను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకట్‌రెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో మాట్లాడారు... లకింపూర్ కెరిలో రైతులు, విలేఖరి మరణానికి కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు ఆశీష్‌కుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పల్లె రోడ్లకు మహర్దశ

- తిమ్మాపూర్ మండలంలో రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు
- తీరనున్న తిమ్మాపూర్–పొరండ్ల రహదారి కష్టాలు
- ఎంపీపీ చొరవతో మండల కేంద్రానికి ప్రధాన రోడ్డు మంజూరు


గుంతలమయంగా తిమ్మాపూర్ మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి

తిమ్మాపూర్: మండలంలో గ్రామీణ రహదారులకు మహర్దశ కలగనుంది. ఏళ్లుగా గుంతల రోడ్లతో ఇబ్బంది పడుతున్న మండలవాసుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు విడుదల చేసింది. తిమ్మాపూర్ మండలానికి రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి రూ.5 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

తిమ్మాపూర్ – పొరండ్ల రోడ్డుకు మోక్షం

తిమ్మాపూర్ నుంచి పొరండ్ల వరకు ప్రధాన రహదారి నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. రోడ్డు పూర్తిగా గుంతలమయంకావడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చారు. దీంతో ఎంపీపీ కేతిరెడ్డి వనితాదేవేందర్‌రెడ్డి సమస్యను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే రసమయి సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టకేలకు సీఎం, ఎమ్మెల్యే చొరవతో తిమ్మాపూర్ నుంచి దుర్గమ్మ ఆలయం వరకు 24 ఫీట్ల వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. రహదారికి రూ.2 కోట్లు కేటాయించారు. అదేవిధంగా ఆలయం నుంచి పొరండ్ల వరకు బీటీ రోడ్డు మరమ్మతు కోసం రూ.80 లక్షలతో పనులు ప్రారంభం కానున్నాయి.


చెరువుకట్ట ప్రాంతంలో

ఎంజేపీ రోడ్డుకు రూ.60 లక్షలు..

తిమ్మాపూర్ స్టేజీ నుంచి మహాత్మా జ్యోతిబాపూలే స్కూల్ వరకు సీసీరోడ్డు నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరయ్యాయి. ఇటీవల టెండర్ ప్రక్రియపూర్తి చేశారు. త్వరలో రోడ్డు పనులు ప్రారంభించనున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సమస్య తీరడంతో పాటు మండల కేంద్రానికి ప్రధాన రహదారి మంజూరుతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని పలు గ్రామాలకు..

మండలంలోని కొత్తపల్లితోపాటు పలు గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి కూడా నిధులు మంజూరయ్యాయి. రూ.5 కోట్లతో రహదారులతోపాటు డ్రెయినేజీలు అవసరం ఉన్న గ్రామాల్లో నిర్మించనున్నారు.

గ్రామాల అభివృద్ధి ధ్యేయం



మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గుంతలమయం కావడంతో సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాను. స్పందించిన ఎమ్మెల్యే రసమయి సీసీరోడ్డు మంజూరు చేయించారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తాం. తిమ్మాపూర్ స్టేజి నుంచి మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల వరకు విద్యార్థులకు ఇబ్బందులు ఉన్నాయని తన దృష్టికి తీసుకురావడంతో రూ.60 లక్షల నిధులు మంజూరు చేయించాం. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారు.

– కేతిరెడ్డి వనితాదేవేందర్‌రెడ్డి, ఎంపీపీ, తిమ్మాపూర్

ఎమ్మెల్యే, ఎంపీపీకి కృతజ్ఞతలు



తిమ్మాపూర్ స్టేజీ వద్ద వ్యాపారం ఉండడంతో ప్రతిరోజూ మండల కేంద్రం నుంచి స్టేజీ వద్దకు బైక్ పై వెళ్తుంటాను. మా గ్రామానికి చెందిన ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా ఉండడంతో రోజు ఇబ్బందులు తలెత్తేవి. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె ఎమ్మెల్యేకు సమాచారం అందించి రోడ్డు మంజూరు చేయించడం సంతోషకరమైన విషయం. ఎమ్మెల్యే, ఎంపీపీకి కతజ్ఞతలు, త్వరగా రోడ్డు పనులు పూర్తి చేసి గ్రామస్తుల కష్టాలు తీర్చాలి.

– మీస రాజువర్మ, తిమ్మాపూర్

ఆలయ నిర్మాణ పనులకు భూమిపూజ


ఆర్థికసాయం చేస్తున్న ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

ఇల్లందకుంట: మండల కేంద్రంలో రూ.27 లక్షల వ్యయంతో రేణుకాఎల్లమ్మతల్లి దేవాలయ నిర్మాణ పనులకు ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే హోదాలో ఆలయాన్ని ప్రారంభిస్తానని అన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఇల్లందకుంట అభివృద్ధిని పట్టించుకోలేదని, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, అపరభద్రాద్రి ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని టెంపుల్‌సిటీగా యాద్రాద్రి తరహాలో తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్,సర్పంచులు తిరుపతిరెడ్డి, దిలీప్‌రెడ్డి, ఎంపీటీసీలు సంజీవరెడ్డి, రాకేష్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, విక్రమ్, కొంరెల్లి, గౌడ సంఘం నాయకులు రావుల శివకుమార్‌గౌడ్, దేవేందర్, కందాల సదానందం, వెంకటేష్,శ్రీనివాస్‌గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

ఇల్లందకుంట మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందినవారి కుటుంబ సభ్యులను ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పరామర్శించారు. పది కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.5000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. వెంట సా నిక బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి: మండలంలోని రాగంపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. పల్లె దవాఖానను ప్రారంభించిన ఎమ్మెల్యే కమ్యూనిటీ భవనాలు, సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు భారీ స్వాగతం పలికారు. గ్రామం నుంచి ఆర్నకొండ వెళ్లే దారిలోని పందివాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్, ఏఎంసీ చైర్మన్ గడ్డం చుక్కరెడ్డి, సర్పంచ్ లత, వైద్యాధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మోతె కాలువలకు రూ. 255 కోట్లు మంజూరు

గంగాధర: వరదకాలువ నుంచి రూ.255 కోట్లతో నిర్మించనున్న మోతె కాలువల నిర్మాణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామ సమీపంలో భూమిపూజ చేశారు. కాలువల నిర్మాణంతో గంగాధర, రామడుగు, చొప్పదండి మండలాల్లోని ముప్పైవేల ఎకరాలకు సాగు నీరందుతుందన్నారు. కార్యక్రమంలో రామడుగు, గంగాధర మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు పెరుమాండ్ల ఇసాక్ విద్యుత్ షాక్‌కు గురై తీవ్రగాయాలపాలు కాగా ఎమ్మెల్యే పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఉపాధికోసం దళితబంధు పథకం మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



జమ్మికుంట: నిర్మల్‌లో 3న నిర్వహించే గౌడ జనగర్జనను విజయవంతం చేయాలని మోకుదెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరెల్లి మల్లాగౌడ్ పిలుపు నిచ్చారు. ఆదివారం సాయంత్రం జమ్మికుంటలో జనగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షులు సాయిలుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి విజయ్‌గౌడ్, నాయకులుశ్రీపతి కృష్ణ, ప్రభకార్ గౌడ్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలని రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

రామడుగు: ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా మండలంలోని వెదిర గ్రామం నుంచి గంగాధర మండలం హిమ్మత్‌రావుపేట, రంగరావుపల్లి వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం వెదిర గ్రామ పరిధిలోని హిమ్మత్‌నగర్ వెళ్లే కరీంనగర్–జగిత్యాల జాతీయ ప్రధాన రహదారిపై అఖిలపక్షం నాయకులు, పలు గ్రామాల ప్రజలు రాస్తారోకో నిర్వహించారు. గ్రావెల్, కంకర మాత్రమే వేసి బీటీ పనులు చేయకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని, రోడ్డు పనులు పూర్తి చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ, బీఎస్పీ, ఇతర పార్టీల నాయకులు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. రాస్తారోకో చేస్తున్న అఖిలపక్షం నాయకులను చొప్పదండి సీఐ రవీందర్, రామడుగు, గంగాధర ఎస్సైలు తోట తిరుపతి, అభిలాశ్ సిబ్బంది అదుపులోకి తీపుకొని రామడుగు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గద్దెదించాలి


మాట్లాడుతున్న కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్: హామీలు నెరవేర్చని బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పచ్చునూర్‌లో గడపగడపకూ కవ్వంపల్లి కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్రచారీ, నాయకులు,పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస, రాబందుల పాలన

గంగాధర: రాష్ట్రంలో రాక్షస, రాబందుల పాలన అంతం చేయడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త యాభై రోజులు పని చేయాలని ఏఐసీసీ ఎల్‌డీఎం కోఆర్డినేటర్ శ్రీకాంత్ పిలుపు నిచ్చారు. గంగాధరలో ఆదివారం చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో బూత్‌లెవల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే గెలవడం ఖాయమన్నారు.

గ్యారంటీ పథకాలతో నాయకులు బేజారు

హుజూరాబాద్‌రూరల్: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ హామీలతో బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు బేజారవుతున్నారని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బల్మూరి వెంకట్ అన్నారు. ఆదివారం కందుగులలో వివిధ పార్టీలకు చెందిన సుమారు వందమంది నాయకులు కాంగ్రెస్‌లో చేరగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కొల్లూరి కిరణ్, పానుగంటి కిరణ్‌రెడ్డి, ఇమ్మడి దయాకర్, ఇమ్మడి కుమార్, సాంబయ్య, రత్నాకర్ రెడ్డి,రాజయ్య బూర్గుల శృతి, బెల్లి రవి, బలరాం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల అభివృద్ధి

జమ్మికుంట: కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి సాధ్యమని మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక అన్నారు. ఆదివారం పట్టణంలో పార్టీ ఆరు గ్యారంటీ పథకాలపై మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎడ్ల శ్రీవిద్య, నీలం రాజమ్మ, ఎల్ల లావణ్య, పెరుమడ్ల జ్యోతి, రజిత, కవిత, కందుల సరోజన, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

సంఘాలు- నియామకం

●నూతన కార్యవర్గం

గన్నేరువరం: గుండ్లపల్లి ఆటో యూనియన్ ఓనర్, డ్రైవర్ల నూతన కార్యవర్గాన్ని ఆదివారం గ్రామంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా తాళ్లపల్లి తిరుపతి, అధ్యక్షుడిగా బోయిని ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా బొంగాని రాము, ప్రధాన కార్యదర్శిగా కుసుంభ మహేష్, కార్యవర్గ సభ్యులుగా ప్రశాంత్, ఆల్లెపు స్వామి, ఇతరులను ఎన్నుకున్నారు.

●ఆరెకుల సంఘం ...

మండలంలోని చీమలకుంటపల్లె ఆరె కుల సంఘం నూతన కార్యవర్గాన్ని గ్రామంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మర్ధనపేట నరేష్, ఉపాధ్యక్షుడిగా కుసుంభ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి లాసాని సంతోష్, కార్యదర్శిగా పకిడే శ్రీనివాస్, కోశాధికారిగా ఇరువాల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా లాసాని రాజయ్య, సలహాదారుడిగా దోపాట రాములు, కార్యవర్గసభ్యులుగా కుసుంభ రవీందర్, పకిడే రవీందర్, లాసాని మొండయ్య, ఇతరులు నియమితులయ్యారు.

●పద్మశాలీ సంఘం సమావేశం

గంగాధర: గంగాధర మండల పద్మశాలీ సంఘం తొలి వార్షిక సమావేశం ఆదివారం వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రంలో సంఘ భవనం నిర్మాణం, తెలంగాణ కోసం పోరాడిన కులబాంధవుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం ఏర్పాటు చేయాలని పలు తీర్మానాలు చేశారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు సభ్యులు హాజరు కావాలని సూచించారు. నాయకులు లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణ, మేఘరాజు,బొల్ల బత్తిని నర్సయ్య, బండారి గంగమల్లేశం, దూస ధర్మేందర్,శంకర్, వేముల శ్రీధర్ పాల్గొన్నారు.

●యూత్ క్లబ్ ఎన్నిక

చొప్పదండి: పట్టణంలోని రామాలయం సమీపంలోని యంగ్‌బాయ్స్ యూత్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ జహీరుద్దీన్ ఎన్నికయ్యాడు. ఉపాధ్యక్షుడిగా బొడిగె రమేశ్, ప్రధాన కార్యదర్శిగా గుంటి శ్యాంకుమార్, కోశాధికారిగా ఎలిగేటి సంజీవ్, ప్రచార కార్యదర్శిగా సింహాచలం విశ్వమోహన్ ఎన్నికయ్యారు.

●నూతన నియామకం

మానకొండూర్: మానకొండూర్ మండలం పద్మశాలీ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడిగా దేవసాని సంపత్, కార్యదర్శిగా చిలువేరి కనకరాజు, ఉపాధ్యక్షులుగా బైరి ఎల్లయ్య, ఇప్పనపల్లి కుమారస్వామి, ఆడెపు రమేశ్, సంయుక్త కార్యదర్శిగా దాసరి కొమురయ్య, వొడ్నాల బాలలింగం, గుర్రం రవీందర్, తుకారాం, లక్ష్మీనారాయణ, నర్సయ్య, గడ్డం రమేష్, చిలగాని రవీందర్ ఎన్నికయ్యారు.

●కన్వీనర్ల ఎన్నిక

జమ్మికుంట: పట్టణంలోని పాతమున్సిపల్ కార్యాలయంలో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తాలుకా యునిట్ అడాక్ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం కమిటీ కన్వీనర్లుగా ప్రభాకర్, యాదగిరిని నియమించారు. కార్యక్రమంలో జిల్లా టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడు రాగి రాజేష్ భరద్వాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగారపు రమేష్‌గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి అరసవెల్లి రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్‌జీలు సభ్యులు పాల్గొన్నారు.

●ముదిరాజ్ యూత్ కమిటీ

తిమ్మాపూర్: మండలంలోని రేణికుంట గ్రామంలో ముదిరాజ్ యూత్ కమిటీని ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్ ముదిరాజ్, సొసైటీ అధ్యక్షుడు గొనెల రాజు ఉపాధ్యక్షుడు పండుగ మల్లేశం ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోనెల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కుంభం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా రేగుల సంపత్, సంయుక్త కార్యదర్శిగా పండుగ సురేష్, కోశాధికారిగా గోనెల వంశీ, రైటర్ గా గొనెల సంతోష్, కమిటీ సభ్యులుగా పెసరి లక్ష్మణ్, గోనెల గణేష్, రెడ్డవేణి అనిల్, పండుగ రమేష్, పెసర వంశీ, కుంభం అశోక్ ఎన్నికయ్యారు.రమేష్, సతీష్, శ్రీనివాస్, అజయ్, కుమార్, ప్రశాంత్, శ్రీకాంత్, మహేష్, గణేష్, రవికాంత్, నాగరాజ్, అంజి, సురేష్, మహేష్, యూత్ సభ్యులున్నారు.

బీఆర్‌ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

గన్నేరువరం: బీఆర్‌ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. గన్నేరువరంలో ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో ప్రవాస్ ఆవాస్ యోజన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షుడు సాయిని మల్లేశంతో హాజరై మాట్లాడారు.

ప్రమాదవశాత్తు ఆవు మృతి



సైదాపూర్: మండలంలోని పెరికపల్లి గ్రామంలో ఆదివారం లక్కర్స్ రాయమల్లుకు చెందిన ఆవు ప్రమాదవశాత్తు పొలం వద్ద మృతి చెందింది. రెండు రోజుల్లో దూడకు జన్మనిచ్చే ఆవు మృతితో రాయమల్లు కన్నీటిపర్యంతం అయ్యాడు. సుమారు రూ.90,000 వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని కోరాడు.

పరిసరాల శుభ్రతపై దృష్టి సారించాలి


హుజూరాబాద్ బస్టాండ్ ఆవరణలో బీజేపీ నాయకులు శ్రమదానం


జమ్మికుంటలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ స్వప్న


తిమ్మాపూర్: ఆర్‌ఎంపీ, పీఎంపీల శ్రమదానం

హుజూరాబాద్, చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాల్లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా ఆదివారం అధికారులు, ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, సామాజిక కార్యకర్తలు గంటసేపు శ్రమదానం చేశారు. నిరంతరం పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ఎన్ఎస్ఎస్, జనవికాస, తెలంగాణ గ్రామీణబ్యాంకులు, జీపీ సిబ్బంది, ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


శంకరపట్నం: ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1991–92 పదో విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.

వీణవంక: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988–89 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.


వీణవంకలో...

పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని పెద్దపాపయ్యపల్లిలో ఆదివారం పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో పద్మశాలీలు ఐక్యంగా ఉండాలని, సమస్యలు పరిష్కరించే నాయకులకు మాత్రమే అండగా ఉండాలని తెలిపారు. సమావేశంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు సంగెం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సంగం మల్లేశం, ప్రధాన కార్యదర్శి సుంకన పెల్లి రాజేశ్, సహాయ కార్యదర్శి కుసుమ రాజమౌళి, సుంకెనపల్లి రాము, సంగం ధర్మయ్య, బొల్లు కష్ణమూర్తి, కొక్కుల రవీందర్, సంగం శ్రీధర్,తలకొక్కుల రవీందర్, సంగం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని సిర్సపల్లి గ్రామానికి వచ్చిన మధ్యప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరిని ఆదివారం ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్, బీసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. బీసీల సమస్యలను వివరించారు. రాజకీయ సాధికారత కోసం తీసుకోవాల్సిన చర్యల గూర్చి చర్చించారు. త్వరలోనే నియోజకవర్గంలో బీసీ సభను నిర్వహించనున్నామని వెల్లడించారు.